శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## లైంగికదాడి అంశంలో యాజమాన్యం పేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చాలి



**నెల్లూరు,నవంబరు26 ప్రభాతవార్త-విద్య** ఓవెల్-14 పాఠశాలలో నాల్గవ తరగతి చదువుతున్న విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడిలో పాఠశాల యాజమాన్యం పేరును కూడా ఎఫ్ఐఆర్‌లోనమెదు చేయ్యాలని కోరుతూ రాజ్యాంగ దినోత్సవం రోజున ఏపీ విద్యార్థిజేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ఆదిత్యసాయి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అంజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు యావత్ సభ్యసమాజం తలదించుకునే సంఘటన నగరంలో జరిగినా చర్యలు మాత్రం నామమాత్రంగానే ఉన్నాయని ఆరోపించారు. కేవలం నింధితుడు పిఆర్ఓను మాత్రమే అరెస్టుచేశారని, బాదితురాలి తల్లిదండ్రులు ముందుగానే ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌లకు తెలిపినా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. అలాగే ఎఫ్ఐఆర్‌లో వారి పేర్లు ఉన్నా పోలీసులు వారిని అరెస్టు చేయకపోవటం ఎనో న్న అనుమానాలకు తావిస్తుందన్నారు. అలాగే యాజమాన్యం పేరునుకూడా ఇందులో చేర్చాలని కోరారు. ఇందుకోసం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఐక్య కార్యాచరణగా ఏర్పడి అందోళణలను చేపడుతున్నా అధికారులు స్పందించటం పోవటం దారుణమన్నారు. మహిళా కమిషన్‌ను సైతం తాము కలిసి వినతి పత్రం ఇచ్చామని అయినా నేటికీ బాధితులకున్యాయం జరుగలేదన్నారు. వెంటనే నిందితునలు కఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివ, రాకేష్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## దూదేకుల అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యం

**నెల్లూరు నవంబర్ 26, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ, చంద్రబాబునాయుడుతోనే దూదేకుల సంక్షేమం సాధ్యమైందని మైనార్టీ నూర్‌బాషా (దూదేకుల) సంక్షేమ సంఘం తెలుగుదేశం పార్టీ పార్లమెంటు బిసి సాధికారిక సమితి కన్వీనర్ షేక్.సుభాన్‌బాషా పేర్కొన్నారు. శనివారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో సుభాన్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో నవరత్నాలతో అందరికి ఇస్తున్న పథకాలను సైతం మైనార్టీ బడ్జెట్‌లో లెక్కించి తిమ్మిని బమ్మిని చేసి గత ప్రభుత్వ పథకాలను సైతం తుంగలో తొక్కాడని విమర్శించాడు. ముస్లింతోఫా, దుల్హన్, స్వయం ఉపాధి నిధులు, దూదేకుల ఉన్నత విద్య, ఇస్లామిక్ బ్యాంక్, మైనార్టీ ఆర్థిక కార్పొరేషన్, విదేశీ విద్య, దూదేకుల ఫెడరేషన్ నిధులను కూడా పూర్తిగా జగన్ దారి మళ్ళించి దూదేకుల అభివృద్ధి నిరోధకుడిగా జగన్మోహన్‌రెడ్డి తయారైయ్యాడని ఆయన ఆరోపించారు. దీంతో జిల్లాలోని దూదేకులు పూర్తిస్థాయిలో అణగతొక్కబడ్డారని అనడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదన్నారు. ఈ సమావేశంలో ఆ కమిటీ కన్వీనర్ ఖాదర్‌బాషా, నగర మైనార్టీ కార్యదర్శి హాజరత్‌అలీ, రూరల్ మైనార్టీ నాయకుడు అబ్దుల్‌సలీం, ముదివర్తి మండల మైనార్టీ అధ్యక్షుడు హాజరత్ తదితరులు పాల్గొన్నారు.

## మనుబోలులో భారీ వర్షం

**మనుబోలు, నవంబరు 26 ప్రభాతవార్త** మండల కేంద్రమైన మనుబోలులో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. అకస్మాత్తుగా ఆకాశంలో మబ్బులు కమ్మి ఉన్నపళంగా వర్షం కురిసింది. భారీ ఎత్తున రబీ సాగులో నారుమడులు పోసుకున్న రైతులకు ఈ వర్షం బాగా దోహదపడుతుంది. మరో రెండు రోజులు పాటు వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ సూచనలతో వ్యవసాయ పనులు ఊపందుకుంటాయి.

## హైపెక్ సర్జరీతో మొదటిసారిగా రోగులను కాపాడిన వైద్యులు




**నెల్లూరు నవంబర్ 26, ప్రభాతవార్త-వైద్యం** రెడ్‌క్రాస్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో మొదటిసారిగా అంతర్జాతీయ స్థాయిలో కలిగిన ఆధునిక హైపెక్ సర్జరీతో ఇద్దరు రోగులను కాపాడామని ఆ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగేశ్వరరావు, సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ రమేష్‌బాబులు తెలిపారు. ఇందుకు సంబందించిన వివరాలను 69 ఏళ్ళ పేషెంట్ సుజాతమ్మతో కలిసి శనివారం పొదలకూరు రోడ్డులోని రెడ్‌క్రాస్ క్యాన్సర్ ఆసుపత్రిలో డాక్టర్లు వివరించారు. చెన్నై హైదరాబాద్ లాంటి నగరాల్లో జరిగే అతి క్లిష్టమైన సర్జరీలను చేశామన్నారు. నెల్లూరు నగరానికి చెందిన సుజాతమ్మ అనే పేషెంట్‌కు రెండు నెలల క్రితం విపరీతమైన బ్లీడింగ్ జరిగిందన్నారు. నగరంలోని ఓ కార్పొరేట్ ఆసుపత్రికి పంపగా వారు క్యాన్సర్ లేదని గర్భసంచి తొలగిస్తే సమస్య పోతుందరని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఉన్న కుమార్తె సలహా మేరకు సుజాతమ్మ అక్కడి ఆసుపత్రికి వెళ్ళి పరీక్ష చేయించుకున్నారు. అక్కడ కూడా ఖచ్చితంగా క్యాన్సర్ అని నిర్ధారించలేదన్నారు. అలాంటి పరిస్థితుల్లో నెల్లూరులోని క్యాన్సర్ ఆసుపత్రికి వచ్చారని తెలిపారు. తాము పరిశీలించి ముందు పొట్ట ఓపన్ చేసి చూడాలని చెప్పామన్నారు. దానికి రోగి ఒప్పుకుందన్నారు. ఆపరేషన్ చేయగా పొట్టలో పెద్ద గడ్డ, దాని చుట్టూ పిలకులు ఉన్నాయని తెలిపారు. అనుమానంతో పెట్ స్కాన్ చేయించగా పేద్దపేగుకు, గర్భాశయ సంచికి, స్ప్లీన్‌కు క్యాన్సర్ అని నిర్ధారణ జరిగిందన్నారు. దీంతో ఆమెను ఒప్పించి నెల క్రితం మళ్ళీ ఆర్గాన్ రీసెక్షన్ సర్జరీ చేశామన్నారు. చెన్నై నుంచి అతి ఖరీదైన హైపెక్ మెషిన్‌ను రెంట్ మీద తీసుకుని వచ్చి ఇక్కడ ఆపరేషన్ చేశామని వారు వెల్లడించారు. నరాల ద్వారా కాకుండా డైరెక్ట్‌గా క్యాన్సర్ భాగాల మీద రిస్క్ తీసుకుని అనస్థీషియా డాక్టర్‌ల సహకారంతో 40 నుండి 42 డిగ్రీల వేడితో కీమోథెరపి చేశామని చెప్పారు. రోగి పెద్దపేగును బయట ఉంచామన్నారు. ఇప్పుడు పేషెంట్ కోలుకుందని తెలియచేశారు. అలాగే నగరానికి చెందిన పేరు చెప్పడానికి ఇష్టపడని మరో మహిళకు సైతం ఇదే హైపెక్ శస్త్రచికిత్స చేశామని పేర్కొన్నారు. ఆమెకు కూడా సర్జరీ విజయవంతం చేసి డిశ్చార్జి చేశామని అన్నారు. ఇలాంటి ఆపరేషన్‌లు చుట్టు పక్కల ఐదారు జిల్లాలో సైతం ఇప్పటి వరకు చేయలేదన్నారు. ఇదే ఆపరేషన్‌ను కార్పొరేట్ ఆసుపత్రిలో చేయాలంటే రూ.12లక్షలు ఖర్చు అవుతుందన్నారు. వీరికి ఖర్చు లేకుండా చేశామని వివరించారు. రోగులకు ఆరోగ్యశ్రీ కింద ఎంప్లాయిస్ హెల్త్‌స్కీం ద్వారా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అన్ని రకాల క్యాన్సర్ చికిత్సలు, శస్త్రచికిత్సలు చేయిస్తున్నామన్నారు. రెడ్‌క్రాస్ ఛైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి సహకారంతో అన్ని రకాల మెషీన్‌లు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ రమేష్‌బాబు, డాక్టర్ నాగేశ్వరరావు, ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి.లక్ష్మి, సురేష్‌కుమార్‌జైన్, ఎంసీ సభ్యుడు సురేష్, మేనేజర్ అడ్మిన్ ఎండీ జుబేర్, డాక్టర్ గీత ఉషశ్రీ, పలువురు డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ఎమ్మెల్యే అభినందనలు




**వింజమూరు, నవంబర్26ప్రభాతవార్త:** వింజమూరులో జగనన్న క్రీడా సంబరాల్లో భాగంగా జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులను శనివారం ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి అభినందించారు . స్థానిక బాలుర ఉన్నతపాఠశాలలో ఎపి సిఎం స్పోర్ట్స్ ప్రైజ్ మనీ టోర్నమెంట్స్ 2022పోటీల్లో పాల్గొని జిల్లాకు ఎంపికైన క్రీడాకారులకు ఎమ్మెల్యే తన సొంత నిధులతో క్రీడా దుస్తులను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీటవేస్తూ యువతీ, యువకులను ప్రోత్సహిస్తుందన్నారు. యువతకు, విద్యార్థులకు క్రీడలు బహుళప్రయోజనకరమని అందుకే ప్రభుత్వం జగన్న క్రీడా సంబరాలను నిర్వహిస్తుందన్నారు. నియోజకవర్గం తరపున ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో జరిగే క్రీడల్లో స్థానం సంపాదించి నియోజకవర్గానికి పేరు తేవాలన్నారు. అనంతరం పిడి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ జగన్న క్రీడాసంబరాల్లో భాగంగా 17సంవత్సరాలు నిండిన యువతీ, యువకులకు వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ పోటీల్లో ఎంపికచేశామన్నారు. నియోజకవర్గ పరిధిలో వాలీబాల్‌కు 12మంది, కబడ్డీకి 12మంది, క్రికెట్‌కు 15 మంది క్రీడాకారులు ఎంపికయ్యారన్నారు. వీరందరికీ ప్రోత్సాహం అందించిన ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డికి నియోజకవర్గంలోని వ్యాయామ ఉపాధ్యాయులందరిని తపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను పాఠశాల తల్లుల కమిటీ ఛైర్మెన్ ఎగ్గోని లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు మాలకొండయ్యలు పూల మాలలు, శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ నల్లగొండ్ల సృజన , మండల కన్వీనర్ రేవునూరి శ్రీనివాసులురెడ్డి, పిఎసిఎస్ ఛైర్మెన్ జూపల్లి రాజారావ్, నాయకులు మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, మద్దూరి చిన్నికృష్ణారెడ్డి, సూరం వినోద్‌రెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, అంకినపల్లి నర్సింహారెడ్డి, పిఇటిలు వెలుగోటి కృష్ణ, మాచర్ల, తిరుపాలు , పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వావిళ్లలో సిలిండర్‌పేలి మహిళ సజీవదహనం

**విడవలూరు నవంరబర్ 26 ప్రభాతవార్త** వావిళ్ల గ్రామంలో నెల్లూరు రమణమ్మ అనే మహిళ నిత్యం టిపిన్,టీ దుకాణంతో జీవనం సాగిస్తుండేది. రోజుమాదిరిగానే నివాసంలో దీపారాధన సమయంలో శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో గ్యాస్ సిలిండర్ లీకై భారీగా మంటలు వ్యాపించి సిలిండర్ పేలి రమణమ్మ అగ్నికి ఆహుతైంది. అగ్ని మాపక సిబ్బంది సుమారు 2 గంటలు శ్రమించి మృతిరాలుతోపాటు, ఆమె తల్లి వుండగా ఆమెను రక్షించగలిగారు. ఈప్రమాదంలో రెండు సిలిండర్లు పేలడంతో ఇంటిపై కప్పు ఎగిరి పోయి ఇంట్లో సామాను మొత్తం అగ్నికి ఆహుతైంది.సిఐ కోటేశ్వరరావు, ఎస్ఐ బాస్కర్‌బాబు,అగ్నిమాపక సిబ్బంది పోలీసులు చేరుకుని సంఘటనకు గల కారణాలు తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# అంబేద్కర్ ప్రపంచానికి ఆదర్శం



**వెంకటాచలం నవంబర్ 26 ప్రభాతవార్త** ప్రపంచ దేశాలు రాజ్యాంగాలు నిలబడలేక పోయాన్ని మన దేశంలో ప్రజా స్వామ్య వ్యవస్థ దృఢమైన రాజ్యాంగానికి కారుకులు బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కాకుటూరు వద్ద ఉన్న విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో కామన్ పీపుల్ పౌండేషన్ ఆద్వర్యంలో శనివారం నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాణం, ప్రజా స్వాయ్య వ్యవస్థ పుస్తకావిష్కరణ కార్యక్రములో మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, వీసి సుందరవల్లితో కలిసి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాల్గోన్నారు. అనంతరం మంత్రి కాకాణి మాట్లడుతూ సువిశాల భారతావనికి దిశా, నిర్దేశం, చేసేలా పటిష్టమైన శాసన కార్యనిర్వాహణ, న్యాయ, పత్రికా, స్వేచ్ఛ వంటి, నాలుగు ప్రదాన వ్యవస్థలతో ప్రజా స్వామ్య పరిరక్షణకు ఒక వ్యక్తికి, నిర్దిష్టమైన లక్షణాలు హక్కులు కల్పిస్తూ దృఢమైన సుస్థిరమైన, రాజ్యాంగాని మన దేశానికి అందించిన గొప్ప మేదావి అంబేద్కర్‌ని, అయన సేవలు చిరస్మరణీయమన్నారు. ప్రపంచ దేశాల్లో చాలా వరకు రాజ్యాంగాలు నిలబడలేక పోయాయని స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కోన్నప్పటికి మన దేశంలో ప్రజా స్వామ్యం పరిడవిల్లడానికి అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే కారణమన్నారు. గొప్ప అలోచనలు విదానాన్ని బట్టి నేటి తరం యువతకు అర్ధమయ్యేలా అచరించేలా పుస్తకాని రూపోదించమని, కామన్ పీపుల్, పౌండేషన్ సభ్యులను కోరామన్నారు. మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి మాట్లడుతూ ప్రతి ఒక్కరు ప్రజా స్వామ్య విలువలను కాపాడుతూ రాజ్యాంగాని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. వీసి సుందరవల్లి మాట్లడుతూ విద్యార్ధులందరికి ఉపమోగపడేలా భారత రాజ్యాంగం నిర్మాణం ప్రజా స్వామ్య వ్యవస్థ పుస్తకాని రూపోదించడం పట్ల కామన్ పీపుల్ సభ్యులకు ప్రత్యేక అబినందనలు తెలిపారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లుర్పించారు. ఈకార్యక్రములో రిజిస్ట్రార్ రామచంద్రారెడ్డి, జిల్లా రచయిత సంఘం అధ్యక్షుడు జయప్రకాష్, కామన్ పీపుల్ పౌండేసన్ చెర్మన్ దేవాదాస్, కార్యదర్శి మాల్యాద్రి, ఎంపిపి మందా కవిత, జిల్లా వైసిపి అదికార ప్రతినిది మందల వెంకటశేషయ్య తదితరులు పాల్గోన్నారు.

# సంక్షేమ పథకాలు అందిస్తున్న వైసిపి ప్రభుత్వం



**అల్లూరు, నవంబరు 26 ప్రభాతవార్త** ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమని నెల్లూరు ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. బీరంగుంట గ్రామంలోని నూతనంగా నిర్మిస్తున్న పోలేరమ్మ దేవస్థానాన్ని ఆదాల దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం తన స్వగ్రామమైన అల్లూరు మండలంలోని నార్తు మోపూరులో ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి నివాసంలో శనివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాలు అందించడంలో భారతదేశంలోనే అంధ్రప్రదేశ్‌లోని వైసిపి ప్రభుత్వం ముందు వరుసలో వుందని తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని తెలుసుకొని మరిన్ని పథకాలు అందించే విధంగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

కరోనా కష్టకాలంలోనే పేదలకు సంక్షేమ పథకాలు అందించి రాష్ట్రం సుభిక్షంగా వుండే విధంగా పలు అభివృద్ధి పనులు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. నార్తుమోపూరులో పెండింగ్‌లో వున్న అభివృద్ధి పనులను ఎంపి నిధులతో ఆరు నెలలో పూర్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు జి.సురేంద్రబాబు, పి.మధురెడ్డి, శ్రీ చైతన్య కళాశాల కరస్పాండెంట్ శివకుమార్, పఠాన్ అబ్దుల్లా, స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఆసుపత్రులను తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ

**నెల్లూరు నవంబర్ 26, ప్రభాతవార్త-వైద్య** నెల్లూరు నగరంలో ఉన్న పలు ప్రైవేటు ఆసుపత్రులను జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య, గైనకాలజిస్టు డాక్టర్ ఇందిర, డెమో శ్రీనివాసరావు, ఏఆర్‌టి కమిటీ సభ్యులు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

సాయిశ్రీ మెటర్నిటీ అండ్ టెస్ట్‌ట్యూబ్ బేబీ సెంటర్, శ్రీదుర్గ హాస్పిటల్ అండ్ బ్రెయిన్ సెంటర్, సాయి సంజీవని ఐవిఎఫ్ సెంటర్‌లను పరిశీలించారు. ఆసుపత్రిలో వసతులు, పరికరాలు పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య మాట్లాడుతూ ఏఆర్‌టి, సరోగసి సెంటర్లకు జిల్లాలో ఇప్పటికే 10 సెంటర్లకు వారు రిజిస్టర్ చేసుకున్నారని, వీరికి త్వరలోనే అనుమతులు ఇవ్వడం జరుగుతుందని ఆయన వెల్లడించారు.




## గురుకుల పాఠశాలను తనిఖీచేసిన విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ



**చేజర్ల, నవంబర్26ప్రభాతవార్త:** మండలంలోని ఆదూరుపల్లిలో ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలను విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు షేక్ ఖాజారసూల్ శనివారం తనిఖీ చేశారు. హాస్టల్లోని స్టాక్‌ను తనిఖీ చేశారు. విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహారపదార్థాలను పరిశీలించారు. స్టాక్ సక్రమంగా ఉందన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారపదార్థాలను వడ్డించాలన్నారు. అవకతవకలు లేకుండా ప్రభుత్వం విద్యార్థులకు సూచించిన మేరకు పౌష్టికాహారాన్ని అందజేయాలన్నారు .పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయని ఇలాగే ఉంచుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో ప్రిన్స్‌పాల్ భీమవరపు శైలజాకుమారి, వైస్‌ప్రిన్స్‌పాల్ నాగలలిత, సిబ్బంది సి.హెచ్.భారతి తదితరులు పాల్గొన్నారు.

## ఓవెల్ విద్యాసంస్థపై సిఐడి విచారణ చేయాలి




**నెల్లూరు టౌన్, నవంబరు 26 ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని ఓవెల్ విద్యాసంస్థలో ఓ దళిత బాలికపై జరిగిన లైంగిక దాడిపై సిఐడి విచారణ చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జెఎసి నెల్లూరు జిల్లా శాఖ అధ్యక్షులు బి.నవీన్‌కుమార్ డిమాండ్ చేశారు. నెల్లూరు నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఈ ఘటనపై నిజనిర్ధారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అల్లిపురంలోని అక్రమ లేఅవుట్లపై విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేసి మూడు నెలలైనా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని, జాప్యం ఎందుకు జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. ఈ అక్రమ లేఅవుట్‌లో నిర్మాణాలు యధేచ్ఛగా జరుగుతున్నాయని అధికారులు ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ఆయన నిలదీశారు.

# ముచ్చటగా 3వసారి సర్వసభ్య సమావేశం వాయిదా



**వింజమూరు, నవంబర్26ప్రభాతవార్త:** వింజమూరు మండల సర్వసభ్య సమావేశం ముచ్చటగా 3వసారి కోరంలేక వాయిదా పడింది. ఇటీవల మండలంలో నెలకొన్న విభేదాలతో రెండుసార్లు సమావేశం వాయిదాపడింది. కాగా 26వ తేదీన సమావేశానికి హాజరు కాకుంటే సభ్యత్వాలు కోల్పోవాల్సి వస్తుందని సమావేశ నోటీసులు అందజేశారు. దాంతో రెండువర్గాలుగా ఉన్న ఎంపిటిసి సభ్యులు ఒకటై మండలపాలకవర్గం ఏర్పాటైనప్పటి నుండి సభ్యులను అవమానకరపరుస్తున్న ఎంపిడిఒపై గళమెత్తి ఇటీవల జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఎంపిడిఒ ఏకపక్షధోరణిని ఎంపిపి ఖండించకపోవడంతో సభ్యులు ఒకటై ఎంపిపి పై కూడా తిరుగుబాటుబావుటాను ఎగురవేశారు. శనివారం సభను దృష్టిలో ఉంచుకొని 10మంది ఎంపిటిసి సభ్యులు మండల ఉపాధ్యక్షుడు ఆనంగి రమణయ్య, ఎంపిటిసి సభ్యుడు పల్లాల కొండారెడ్డి నేతృత్వంలో ర్యాలీగా సమావేశ మందిరానికి చేరుకున్నారు. కాగా సమావేశ మందిరంలోకి వచ్చిన ఎంపిటిసి సభ్యులు రిజిస్టర్‌లో సంతకాలు చేయకపోవడంతో ఎంపిపి కోరం ఉంటేనే సమావేశం నిర్వహిస్తానని ఖరాఖండిగా తేల్చిచెప్పడంతో ఎంపిటిసి సభ్యులు గత ఎంపిడిఒ స్వరూపరాణి తమకు సరైన గౌరవం ఇవ్వలేదని ఈ విషయాన్ని సభలో చర్చిస్తేనే తాము సంతకాలు చేస్తామని వారు తెలిపారు. ఎంపిపి మాత్రం సమావేశ రిజిస్టర్‌లో సంతకాలు పెడితే సభ జరుగుతుందని , సభలో తమకు జరిగిన విషయాలను చర్చించేందుకు వీలవుతుందని తెలిపారు. కానీ ఇరువురి మధ్య మాటా మాటా పెరిగి సభవాయిదాకు దారి తీసింది. ప్రస్తుత ఎంపిడిఒ ప్రసన్నకుమారి వారి మధ్య సయోధ్యకు ఎంత ప్రయత్నించినా కుదరలేదు. చివరికి సమావేశాన్ని వాయిదా వేశారు. సభ్యులు 10మంది హాజరైతే కోరం లేనిదంటైె వాయిదా వేయడం ఏమిటంటూ ఎంపిడిఒపై ఆగ్రహించారు. తమ హక్కులను అధికారులు కాలరాస్తున్నారని తాము ఎవరికి బానిసలం కాదని ప్రజలచే ఎన్నుకోబడిన తమపై కక్షకట్టి రాజకీయ నాయకుల వతి _డిల మేరకు అధికారులు పనిచేయడం ఎంతవరకు సమంజసమని వారు నినదించారు. బయట వ్యక్తి మండలంపై పెత్తనం చేయడం , ఆ వ్యక్తి కొరకు గత ఎంపిడిఒ పనిచేయడం ఎంపిటిసి సభ్యులను ముమ్మాటికి అగౌరవపరచడమేనన్నారు. ఆవ్యక్తి చెప్పిన విధంగా అధికారులు పనిచేస్తూ ఎంపిటిసి సభ్యులకు సమాచారం కూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు. బయట వ్యక్తి మాటను విననివారిపై పోలీసులను వాడుకొని వివిధ రకాలుగా కేసులు పెడుతూ భయభ్రాంతుల్ని చేయడం దారుణమన్నారు. అంతేకాకుండా పంచాయతీరాజ్ చట్టప్రకారం నోటీసులో బెదిరింపు పదాలను చేర్చి బెదిరించడం దారుణమన్నారు. గత ఎంపిడిఒపై ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు వనిపెంట హైమావతి, యాశిరి భవాని, ఉంటా రత్నమ్మ, గవ్వల మల్లిఖార్జున, బసిరెడ్డి సుమలత, డేగా వంశీ, సాదం మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**సీతారామపురం నవంబర్ 26 ప్రభాతవార్త** భారతరాజ్యాంగ దినోత్సవ వేడుకలు మండలంలోని స్దానిక కోట వీధిలోని ప్రాధమిక పాఠశాలలో ఎంఇఒ మస్తాన్‌వలి స్దానిక మండల పరిషత్ కార్యాలయంలో మహనీయుల కమీటి అద్యక్షులు ఎన్ జాషువా,స్దానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పి సుధాకర్,మారంరెడ్డిపల్లి సచివాలయంలో స్దానిక నేత గాజులపల్లి చంద్రారెడ్డి,స్త్రీశక్తి భవనంలో డిఆర్‌డిఎ వెలుగు ఎపిఎం డిబ్ల్యూ సుధాకర్‌రావు,ఎపిఎం సుభాషిణి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పలువురు రాజ్యాంగం గురించి మాట్లాడారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి ఎన్ అబ్రహాం, సర్పంచ్ కె బాగ్యమ్మ, పంచాయితీ కార్యదర్శి ఖాదర్‌భాషా,ఉపాధ్యాయులు కలివెల రవి, ఏవి రమణయ్య, రామకృష్ణం రాజు, పాల్గోన్నారు.

## టిపిగూడూరులో వరినారుమళ్ల పరిశీలన



**తోటపల్లిగూడూరు,నవంబరు 26 ప్రభాతవార్త** మండల కేంద్రంలో శనివారం వ్యవసాయశాఖ అ ధికారులు వరినారుమళ్లను పరిశీలించా రు.ఈసం ధర ్బంగా మండల వ్యవసాయాశాఖాఅధికారిణి మా ట్లాడుతూ వరినారు ఆరోగ్యంగా పెరగాలంటే జిం క్‌లోపాన్ని సవరించుకోవాల న్నారు.ఈ రబ్బీ సీజ న్‌లో లోపం లక్షణాలు ఎక్కువగా కనిపించడానికి అవకాశం ఉందన్నారు.నారుమడిని పెంచిన పదిరో జులకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఒకసెంటు నారుమడికి 160 గ్రాముల చొప్పున మొత్తం 5సెం ట్లు నారుమూడికి 800గ్రాముల ఇసుకతో కలిపి పలుచగా నీరు ఉంచి వినియోగించుకోవాలన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**బుచ్చి నవంబర్ 26 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని ఎంపిడిఓ కార్యాలయంలో రాజ్యాంగం పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఇఒపిఆర్‌డి పెంచలశ్యామ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయసాదనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.అట్టడుగు బడుగు బలహీన వర్గాల ప్రజలు అత్యున్నత పదవిని అలంకరించడం రాజ్యాంగం వల్లనేనని అన్నారు.నేడు కుల,మతాలు,పేద,బడుగు,బలహీన వర్గాలకు అతీతంగా అందరు రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. కార్యలయ సిబ్బంది పాల్గోన్నారు.

## మనది లిఖితపూర్వక రాజ్యాంగం



**బుచ్చి నవంబర్ 26 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ భవనంలో సామాజిక సమరతసేవా వేదిక ఆద్వర్యంలో భారతరాజ్యాంగం దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిధులు మాట్లాడుతు 1949 నవంబర్ 26న భారతరాజ్యాంగాన్ని రాజ్యాంగసభ ఆమోదించిన రోజు అని చెప్పారు. 1950 జనవరి 26 అమలులోనికి వచ్చిన రోజు అని వారు తెలిపారు. మన రాజ్యాంగం ప్రపంచంలో అన్ని దేశాలకన్నా అతిపెద్ద లిఖిత రాజ్యాంగమని తెలిపారు.రాజ్యాంగ సభ అధ్యక్షులు డాక్టర్ బాబురాజేంద్ర ప్రసాద్ అని రచనా కమీటి చైర్మన్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు మాలదారణ చేశారు. ఈకార్యక్రమంలో సొసైటీ అద్యక్షుల వెంకట రమణ, నరసింహమూర్తి,నేతనూతల శ్రీధర్, సుధీర్,శరత్‌బాబు, తదితరులు పాల్గోన్నారు.

## పేదల పాలిట పెన్నిధి స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి



**కావలి, జనవరి 26 ప్రభాతవార్త** పేదల పాలిటి పెన్నిధి, విద్యాదాత,మాజీ ఎంపి స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు కొనియాడారు. కావలి పట్టణ ఆర్టీసి సెంటర్‌లో జాతీయ రహదారిపై వున్న మాగుంట సుబ్బరామిరెడ్డి విగ్రహం వద్ద 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యాదాతగా, తాగునీటి దాతగా కావలి నియోజకవర్గ ప్రజలలో ఆయన చెరగని ముద్ర వేసుకున్నారని వక్తలు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేశారన్నారు. ఆయన చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోయాయన్నారు. పేదల పాలిటి పెన్నిధిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో మాగుంట సుబ్బరామిరెడ్డి, పార్వతమ్మల మనవుడు జూనియర్ మాగుంట సుబ్బరామ్‌బాబు, షేక్ రషీద్, కొండబిట్రగుంట పాలక కమిటీ చైర్మన్ శ్రీరాం మాల్యాద్రి, వైసిపి నేతలు బిపిఎస్ ప్రకాష్‌రావు, జంపాని రాఘవులు, పిచ్చిరెడ్డి, గంధం ప్రసన్నాంజనేయులు, పందిటి కామరాజు, కనపర్తి రాజశేఖర్, తోట శ్రీహరి, కలవకూరి సుగుణకుమార్‌రెడ్డి,తిరివీధి ప్రసాద్, పర్విన్‌జాని, షమా రహీంబేగం, దస్తగిరి బాషా, రావులకొల్లు బాలకృష్ణ, కాంగ్రెస్‌పార్టీ నేతలు ఇంటూరి శ్రీహరి, అనుమాలశెట్టి వాసు,మాగుంట అభిమానులు మురళి, మధు, ఇనాయిత్ హుస్సేన్, నవాజ్‌ఖాన్, ఎంఎస్‌ఆర్ డిగ్రీ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**గుడ్లూరు, నవంబరు 26, ప్రభాతవార్త** గుడ్లూరులోని శాఖాగ్రంధాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను శనివారం గ్రందపాలకుడు ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి విద్యార్ధులతో కలసిపూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్ధులు పాల్గొన్నారు.

## నిబంధనలకు తూట్లు పొడుస్తున్న విద్యాసంస్థలపై చర్యలు చేపట్టాలి





**కావలి, నవంబరు 26 ప్రభాతవార్త** కావలి పట్టణంలో ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలపై వెంటనే చర్యలు చేపట్టాలని ఎస్‌ఎఫ్ఐ, డివైఎఫ్ఐ విద్యార్థి సంఘం నేతలు డిమాండ్ చేశారు. కావలి ఎంఇవో కార్యాలయంలో ఎంఐఎస్ కోఆర్డినేట్ డి.మంజుభార్గవికి శనివారం వినతి పత్రంఅందజేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డివైఎఫ్ఐపట్టణ కార్యదర్శి పి.పెంచల నరసింహం, ఎస్‌ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు టి.అజయ్‌కుమార్‌లు ఎస్‌ఎఫ్ఐ,డివైఎఫ్ఐ బ్యానర్లు ప్రదర్శిస్తూ మాట్లాడారు. కావలి పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ ప్రభుత్వ సెలవు రోజులలో తరగతులు నిర్వహించడం దారుణమన్నారు. దీనివల్ల విద్యార్థులపై మానసిక వత్తిడి పెరుగుతుందన్నారు.తద్వారా ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు ర్యాంకులే ముఖ్యమన్న దోరణిలో వున్నాయన్నారు. ఫీజు వసూళ్ళపై వున్న శ్రద్ధ విద్యార్థుల ఆరోగ్యం పట్ల లేదన్నారు. విద్యా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు పాశం కోటేశ్వరరావు, యర్రంశెట్టి ఉదయ్, యం. ముఖేష్, అభి, గౌతమ్, శశాంక్, సంజయ్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## రుణాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, నవంబరు 26 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని పొదుపు గ్రూపుల్లోని సభ్యులు అక్షరాస్యులుగా అయ్యేలా గ్రూపు అధ్యక్షులు, వీవోఏలు ప్రత్యేక దృష్టి పెట్టాలని వెలుగు ఏపీఎం వెంకటస్వామి అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఈసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ పొదుపు గ్రూపులకు ఉన్నతి కింద వారి వారి జీవనోపాధులను బట్టి ఒక్కో సభ్యురాలికి రూ.50 వేల వరకు రుణం అందించేలా చొరవ తీసుకోవాలన్నారు. బ్యాంకుల ద్వారా కానీ, స్త్రీనిధి ద్వారా కానీ ఉన్నతి , సీఏఎఫ్ ద్వారా పొదుపు గ్రూపులు రుణాలు తీసుకుంటే రుణాల మంజూరు విషయంలో ఎవరికి కూడా డబ్బులు ఇవ్వరాదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఎవరైనా మిమ్మల్ని డబ్బులు అడిగితే వెంటనే ఆ విషయాన్ని వెలుగు ఆఫీస్ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రస్తుతం పొదుపు గ్రూపులు తాము తీసుకున్న రుణాలను క్రమం తప్పకుండా బ్యాంకులకు తిరగి చెల్లించడమే కాకుండా తీసుకున్న రుణాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రూపుల వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో సంఘమిత్ర అధ్యక్షురాలు సుగుణమ్మ, సీసీలు రాజశేఖర్, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## భారత రాజ్యాంగాన్ని గూర్చి కూడా అధ్యయనం చేయాలి



**కోవూరు, నవంబరు 26 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు కేవలం సాంకేతిక శాస్త్రానికి సంబంధించిన అంశాన్నే కాకుండా భారత రాజ్యాంగాన్ని గూర్చి కూడా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని నెల్లూరు జిల్లా కోర్టు న్యాయవాది కె. మురళీరెడ్డి తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబూ రాజేంద్ర ప్రసాద్ వంటి మహనీయుల మేదస్సు నుంచి ఉద్భవించిందన్నారు. రాజ్యాంగంలోని పౌర హక్కులను, విధులను పార్లమెంట్ , అసెంబ్లీ వంటి శాసనసభల యొక్క నిర్మాణాన్ని వాటి విధులను అధికారాలను కూడా ఇంజనీరింగ్ విద్యార్థులు అవగాహన చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా న్యాయవాది మురళీరెడ్డిని కళాశాల యాజమాన్యం శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. అంతకుముందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి వై. మురళీకృష్ణ, విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

## క్రమం తప్పకుండా మందులు వాడుకోవాలి



**కోవూరు, నవంబరు 26 ప్రభాతవార్త :** బీపీ,షుగర్ వంటి వ్యాధులు ఉన్న రోగులు క్రమం తప్పకుండా మందులు వాడుకోవాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రవి బాబు తెలిపారు. కోవూరు గ్రామ సచివాలయం-3 పరిధిలోని కొత్తూరు దళితవాడ, తదితర ప్రాంతాల్లో ఫ్యామిటీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడమే కాకుండా వారిలో స్వాంతన కలి గించేలా పలు విషయాలను వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన ఆ ప్రాంతంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలోని విద్యార్థులకు కూడా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ దిలీప్, గ్రామ సచివాలయం-3 ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## జగనన్న గోరుముద్ద విషయంలో నిర్లక్ష్యం వద్దు



**కోవూరు, నవంబరు 26 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు భోజనం అందించే ఏజెన్సీలు తప్పనిసరిగా ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలు పాటించడమే కాకుండా పిల్లలకు మంచి పౌష్టికాహారాన్ని నాణ్యతగా అందించేలా దృష్టి పెట్టాలని నెల్లూరు ఇన్‌చార్జ్ ఎంఈవో తిరుపాలు అన్నారు. కోవూరులోని జెబీఆర్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఆయన మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఏజెన్సీలకు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల హాజరుకు అనుగుణంగా ఏజెన్సీలు ఎంతమంది భోజనం తింటారో ఆ విషయాలను తెలుసుకుని వాటిని నాణ్యతగా వండి పరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థులకు అందించాలన్నారు. పాఠశాలలో భోజనం చేయని విద్యార్థులకు కూడా చిక్కీ, గుడ్లు సక్రమంగా సరఫరా చేయాలన్నారు. నాణ్యత విషయంలో రాజీ లేదని, ఈ విషయంలో ఏజెన్సీలు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

## నాడు-నేడు పనులపై సమీక్షా సమావేశం



**సీతారామపురం నవంబర్ 26 ప్రభాతవార్త** ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ పాఠశాలకు దీటుగా తయారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా శనివారం స్దానిక స్త్రీశక్తి భవనంలో మండలంలోని నాడు నేడు పనులు జరుగుతున్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఎంఇఒ మస్తాన్‌వలి నాన్ అకాడమి అధికారి ఏపిఎం బిడబ్ల్యూ సుధాకర్‌రావులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో మొదటి విడతగా 15 పాఠశాలలు రెండోవ విడతగా 20 పాఠశాలు,మూడో విడతలో 17 పాఠశాలలు ఎంపికైయ్యాని ఇప్పటికి మొదటి విడతలో పనులు పూర్తి అయి అందుబాటులోకి వచ్చాయని ప్రస్తుతం రెండో విడతలో నాడు-నేడు పనులు జరుగుతున్నాయని అన్నారు.రెండో విడతలో 80 శాతం మేర పనులు ఖర్చుపెట్టారని మిగిలిన 20 శాతం పనులు పూర్తి చేయాల్స వుందని అన్నారు.మూడు విడత లో నాడు-నేడు పనులకు 17 పాఠశాలలు ఎంపిక కాగా వాటికి ఎఫ్‌ఎంఎఫ్ కొత్త అకౌంట్లు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేయించుకోవాలని అన్నారు. మద్యహ్న బోజనం మెను ప్రకారం రుచిగా,శుభ్రంగా వుండాలని అన్నారు. అదే విధంగా పాఠశాలలోని శానిటేషన్ పనులు క్రమం తప్పకుండా చేయాలని ప్రబుత్వం నుండి పాఠశాలకు అందుతున్న ప్రతి పధకా న్ని విద్యార్దులకు నాణ్యతగా అందజేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పి సుధాకర్,ఎస్ కొండయ్య,ఉపాధ్యాయులు,సిఆర్‌పిలు తదితరులు పాల్గోన్నారు.

## సమావేశాలను అడ్డుకోవడం సబబు కాదు



**వింజమూరు, నవంబర్26ప్రభాతవార్త:** సర్వసభ్య సమావేశాన్ని సభ్యులు అడ్డుకోవడం సబబు కాదని ఎంపిపి ఇనగనూరి మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం సర్వసభ్య సమావేశం జరగాల్సి ఉండగా సభ్యులు సమావేశానికి మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి కూడా సమావేశ రిజిస్టర్‌లో సంతకాలు చేయకపోవడం పట్ల ఎంపిపి మాట్లాడుతూ సభ్యులు సమస్యలను సావదానంగా వినేందుకు సిద్ధంగా ఉన్నారని , సభ్యులు సుహృద్భావంతో మండల అభివృద్ధికి సహకరించాలే తప్ప ఇలా చేయడం సబబు కాదన్నారు .సభ్యులకు సమస్యలుంటే సమస్యలపై చర్చించాలే తప్ప ఇలా బాయికాట్ చేయడం సరికాదన్నారు .గత ఎంపిడిఒ సభ్యుల పట్ల తప్పుగా వ్యవహరిస్తుంటే ఆమెను బదిలీ చేయించారన్నారు. అయినప్పటికీ సభ్యులు శాంతించకుండా సమావేశాన్ని అడ్డుకోవడం సరికాదన్నారు. ఇకనైనా సభ్యులు సమస్యలను సభ దృష్టికి తెచ్చి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

## తెదేపా ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**వింజమూరు, నవంబర్26ప్రభాతవార్త:**వింజమూరులో మండల తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో శనివారం రాజ్యాంగదినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముందుగా బంగ్లాసెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి టిడిపి సీనియర్ నాయకులు చల్లా వెంకటేశ్వర్లు, దంతులూరి వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ నాయకులు గంగపట్ల వెంగయ్య, ఆరికొండ శ్రీనివాసులు మాట్లాడుతూ కుల మత , లింగ,వర్గ , ప్రాంతీయ బేధాలు లేకుండా ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా బ్రతికే అవకాశాన్ని భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య లిఖిత రాజ్యాంగమన్నారు. ఆయన ఆశయాలకు తెలుగుదేశంపార్టీ నిరంతరం పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కోడూరు నాగిరెడ్డి, మంచాల శ్రీనివాసులునాయుడు, పాములపాటి మాల్యాద్రి, కొండపల్లి వెంకటేశ్వర్లు, తిరుపతాచారి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ధాతృత్వం చాటుకున్న 'కాకర్ల'



వింజమూరు, నవంబర్26ప్రభాతవార్త: వింజమూరులోని బాలుర ఉన్నతపాఠశాలలో 6వ తరగతి, 7వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులకు ఒక్కొక్కరికి 10వేల రూపాయల వంతున కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైర్మెన్ కాకర్ల సురేష్ ఆర్థికసాయం అందించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాలకొండయ్య, సహచర ఉపాధ్యాయులు ట్రస్ట్ తరపున పాఠశాలకు అభివృద్ధి పనులు చేయాలని కోరారు. ఈసందర్భంగా ట్రస్ట్ చైర్మెన్ సురేష్ మాట్లాడుతూ తమ ట్రస్ట్ తరపున తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని, ఉపాధ్యాయులు విద్యార్థులకొరకు చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం కేంద్రం గా కాకర్ల చారిటబుల్ ట్రస్ట్‌ను డిసెంబర్ 14వ తేదీని ప్రారంభిస్తామన్నారు .తమ ట్రస్ట్ ద్వారా రాజకీయాలకు అతీతంగా మెట్టప్రాంతంలో అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అంతేకాకుండా డిసెంబర్ 4న వింజమూరులో కాకర్ల క్యాంటీన్‌ను ప్రారంభిస్తామని, క్యాంటీన్ ద్వారా పేదలందరికీ ఆహారం ఉచితంగా అందిస్తామన్నారు. తమ ట్రస్ట్ ద్వారా పేద మహిళలకు ఆర్థిక తోడ్పాటును అందించేందుకు కుట్టు మిషన్లు, నిరుద్యోగులకు ఉచితంగా డ్రైవింగ్ నేర్పించడం, మహిళలకు నైపుణ్య అభివృద్ధికి తోడ్పాటును అందిస్తామన్నారు. మెగా మెడికల్ క్యాంప్‌లను కూడా నిర్వహిస్తామన్నారు .తమ ట్రస్ట్‌కు సహచరులు, అభిమానులు సహాయ సహకారాలు అందిస్తున్నారని, మున్ముందు మరింత సేవా కార్యక్రమాలను తమ ట్రస్ట్ ద్వారా అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాశిలామణి వైద్యశాలలో రాజ్యాంగదినోత్సవ వేడుకలు



**వింజమూరు, నవంబర్26ప్రభాతవార్త:** వింజమూరులోని మాశిలామణి వైద్యశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను రిటైర్డ్ డిఎంఅండ్‌హెచ్ఒడాక్టర్ మాశిలామణి ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ న్యాయ, సాంఘిక, ఆర్థిక , రాజకీయ, స్వేచ్ఛాభావన , భావప్రకటన , నమ్మకం, విశ్వాసం , గౌరవం, సమానత్వం, అవకాశాలను పెంచడంరాజ్యాంగం ముఖ్య ఉద్దేశమన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించడం మన కర్తవ్యమన్నారు. దేశ పౌరులందరికీ రక్షణగా భారతదేశాన్ని సార్వభౌమ, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాన్నినెల కొల్పినందుకు ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని, ముందు తరాలకు రాజ్యాంగ ఫలాలను అందించే బాధ్యత పాలకులపై ఉందని మాశిలామణి పేర్కొన్నారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వైద్యశాల సిబ్బంది నారాయణ, శాలిని, దీన, ప్రేమలీల , జయరాజ్, సుదీప్ పాల్గొన్నారు.

## భారతరాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం




**బుచ్చి నవంబర్ 26 ప్రభాతవార్త** రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కొడవలూరు మండలంలోని యల్లాయపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతు ప్రపం దేశాలలోనే లిఖిత పూర్వక రాజ్యాంగం భారతరాజ్యాంగం అని తెలిపారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్ధులతో పార్లమెంటరీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు వివేకానంద, శైలజ, సుజాత, కృష్ణసుధ, గాయిత్రి, రంగారెడ్డి, వెంకయ్య, వెంకటేశ్వర్లు, పెంచలయ్య, తిరుమయ్య, శ్రీనివాసులు, సునీల్, అంకయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు. అలాగే విద్యార్ధులు టి.దీప్తిలహరి, డి చందు, బి రుషి ,ఆర్ బ్రహ్మయ్య, ఐ జశ్వంత్, కావ్య, ఎస్‌కె ఫరీజా, వి సౌమ్య, ఎస్‌కె కుల్సుం జహీ, జె నాగమణి తదితరులు పాల్గొనా న్నరు

## గ్రంధాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**కావలి రూరల్, నవంబరు 26 ప్రభాతవార్త** కావలి వెంగళరావునగర్‌లోని శాఖ గ్రంధాలయంలో శనివారం 73వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు గ్రంధాలయాధికారిణి ఎస్.సునీత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులు మాట్లాడారు. డాక్టర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం యావత్ భారతదేశానికి మేలు చేకూర్చిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సిబ్బంది పి.సుధాకర్, వివిధ పాఠశాలల విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## అన్యాయంగా ఎవ్వరి పొలాలు స్వాధీనం చేసుకోం



**బుచ్చి నవంబర్ 26 ప్రభాతవార్త** జొన్నవాడ దేవస్థానంలో చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు విలేఖర్ల సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశంలో చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు మాట్లాడుతు అమ్మవారి సన్నిధిలో అనేక మంది వృత్తులలో పనిచేస్తున్నారు. పూర్వ కాలం నుండి అనేక మంది వృత్తిదారులు పొలాలలు చేసేవారు. అయితే 5 ఏకరాలు అక్రమణకు గురైందని బుచ్చి రెడ్డిపాళెంకి చెందిన నళిని మహిళ పిర్యాదు చేయగా దానిని జిల్లా కలెక్టర్ దేవాదాయశాఖ ఏసిని విచారణ చేయమని ఆదేశించారు. అనంతరం విచారణ జరిపి అ పొలాం దేవస్థానందని గుర్తించి బోర్డు పెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ఆపొలాన్ని వైసిపి నాయకులు ఆక్రమణ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపణలు చేయడం సరికాదని అన్నారుదేవస్థానం విషయాలు శాసనసభ్యుల దృష్టికి తీసుకొని వెళ్లలేదని అన్నారు. అనేక మంది వృత్తి చేస్తు పొలాలలు చేసుకునే వారు వుండగా ఆ పొలాల జోలికి వెళ్లడం చైర్మన్ తెలిపారు. మేము ఎప్పుడు ఆలయాభివృద్ధికి కృషి చేస్తాం తప్ప ఎవ్వర్ని ఇబ్బంది పెట్టడం లేదని అన్నారు. ఏదైనా సమస్య వుంటే మాదృష్టికి తీసుకోని రావాలని ఆయన కోరారు. లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదని హితవు పలికారు. ఈకార ్యక్రమంలో ట్రస్టు బోర్డు మెంబర్ శివకుమార్, నాయకులు పిళ్ళిళ్ల మురళీ, వరద రాజ స్వామి ఆలయం చైర్మన్ సాగర్ ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలు క్షేత్ర స్థాయిలో లబ్దిదారులకు అందించాలి




**బిట్రగుంట, నవంబరు 26 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో లబ్దిదారులకు అందేలా చూడాలని మండల పరిషత్ అధ్యక్షురాలు మేకల సుజాత ఆదేశించారు. బోగోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి మేకల సుజాత ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిపాలనా సౌలభ్యం కోసం ప్రజల ముంగిటకే పరిపాలన తేవాలన్న ఉదశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. గ్రామ సచివాలయాలలో సిబ్బంది సక్రమంగా పనిచేస్తున్నారో లేదో అని అన్ని శాఖల మండల అధికారులు తరచు తనిఖీలు చేయాలని ఆమె సూచించారు. ఎండివో గోవిందరావు మాట్లాడుతూ అజెండా ప్రకారం ఆయా శాఖల పురోగతిని సమీక్షించి సభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. అంతకుముందు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఎంపిడివో కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అధికారులు, ఎంపిటిసి సభ్యులు ఘనంగా నివాళుర్పించారు. ఈ సమావేశంలో ఎంపిటిసి సభ్యులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బోగోలులో రాజ్యాంగ దినోత్సవం



**బిట్రగుంట, నవంబరు 26 ప్రభాతవార్త** బోగోలు మండలంలో శనివారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో అంబేద్కర్ ఇండియా మిషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి రాజ్యాంగ రచనలో అంబేద్కర్ కృషిని అంబేద్కర్ ఇండియా మిషన్ కావలి డివిజన్ కన్వీనర్ కె.సింహాద్రిరావు కొనియాడారు. త్వరలో అంబేద్కర్ ఇండియా మిషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగంపై గ్రామాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకి తిరుపతయ్య, ఉపాధి హామీ మాజీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కె.భవానీ, నాగార్జున, మహేష్‌లు పాల్గొన్నారు. అలాగే బోగోలు సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి మానవ హక్కుల మండల చైర్మన్ ఎస్.కె.నూరుద్దీన్, జిల్లా చైర్మన్ సునీల్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోజైభీమ్ అంబేద్కర్ సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల రవిచంద్ర, బొంతా సుధీర్, దాసరి సునీల్ తదితరులు పాల్గొన్నారు. బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా రాజ్యాంగ దినోత్సవం కళాశాల ప్రిన్సిపాల్ వై.విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రక్షిత నీటి సరఫరా పథకం ట్యాంక్ శుభ్రం



**బిట్రగుంట, నవంబరు 26 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలో శనివారం జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు రక్షిత నీటి సరఫరా పథకం వాటర్ ట్యాంక్‌ని ఆధునీక యంత్రాలతో పరిశుభ్రం చేశారు. గ్రామ సర్పంచ్ గండూరు మంజుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహబూబ్‌బాషా, వైసిపి నేత గండూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఆర్‌లో ఘనంగా ఫ్రెషర్స్‌డే



**బిట్రగుంట, నవంబరు 26 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతల ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎన్.రెడ్డి, డైరెక్టర్ కె.రాజారెడ్డిలు తెలిపారు. ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు రెండో సంవత్సరం విద్యార్థులు స్వాగతం పలుకుతూ ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రబాలలో వివిధ విభాగాలధిపతులు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహానికి కాంద్ర సతీష్ యువనేస్తం చేయూత



**బిట్రగుంట, నవంబరు 26 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాథరావుపేటలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహం చుట్టు నెలకొన్న అపరిశుభ్రత వాతావరణాన్ని శుభ్రత చేసేందుకు కాంద్ర సతీ ష్నాయుడు యువనేస్తం దాతృత్వంతో అభివృద్ధి చేయనున్నట్లు గిరిజన జాగృతి వేదిక రాష్ట్ర నేత బాపట్ల వెంకటపతి తెలిపారు. వసతి గృహం ప్రాంతంతో వర్షం వస్తే నడిచేందుకు వీలులేదని ఈ విషయాన్ని జైభీమ్ సేవాదళ్ అధ్యక్షులు బత్తుల రవిచంద్ర దాత కాంద్ర సతీష్‌నాయుడు దృష్టికి తీసుకుపోగా ఆయన స్పందించి గ్రావెల్‌తో చదునుచేసేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. ఈ విషయాన్ని పలుమార్లు అధికారులకు తెలియజేసినా పట్టించుకోవపోవడంతో దాత స్పందించి దాతృత్వం చాటడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన నేతలు జయంపు కనకయ్య, రమణయ్య, పీట్ల ప్రత్యూష్‌లు పాల్గొన్నారు.

## ఎంఎస్ఆర్‌కు ఘనంగా నివాళులర్పించిన గంధం, కనపర్తి



**కావలి రూరల్, నవంబరు 26 ప్రభాతవార్త** ఒంగోలు మాజీ పార్లమెంటు సభ్యులు స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి 75వ జయంతి సందర్భంగా కావలి వెంగళరావునగర్‌లోని వంద అడుగుల రోడ్డులో వున్న మాగుంట విగ్రహానికి శనివారం మాజీ కౌన్సిలర్లు గంధం ప్రసన్నాంజనేయులు, కనపర్తి రాజశేఖర్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాల ప్రజల దాహార్తి తీర్చడమే కాకుండా ఎన్నో విద్యాసంస్థలు నేలకొల్పి ప్రజల గుండెల్లో మాగుంట సుబ్బరామిరెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం అదృష్టమన్నారు. మాగుంట సుబ్బరామిరెడ్డి సతీమణి కావలి మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ పాలనలో కావలి, వెంగళరావునగర్ ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వాకా శ్రీనివాసులురెడ్డి, మాగుంట అబిమానులు పాల్గొన్నారు.

## అల్లూరులో రాజ్యాంగ దినోత్సవం



**అల్లూరు, నవంబరు 26 ప్రభాతవార్త** అల్లూరు పాత బస్టాండ్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేసి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని దేశానికి అప్పగించిన రోజున రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రతి పౌరుడుకి సమాన హక్కులు, ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి అందరు సమానత్వమేనని చాటిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాల్మన్‌రాజు, దాసరి పోలయ్య, బాపట్ల సత్యవతమ్మ, పొంగులూరు సుధాకర్, ముసలి నరేంద్ర, నక్కా యాదగిరి, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో 73వ రాజ్యాంగ దినోత్సవం



**కొడవలూరు నవంబర్ 26 ప్రభాతవార్త :** శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల ఉమెన్ ఎమ్‌పవర్‌మెంట్ సెల్ ( డబ్ల్యూఇజిఆర్‌సి ) '73వ' భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని, రాజ్యాంగంలోని" ప్రియంబుల్‌ని " కళాశాలలోని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కుమార్ బాబు మరియు ఉమెన్ ఎమ్‌పవర్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ ఎం. మెర్సిలిడియా పెర్కొన్నారు. కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల నందు శనివారం '73వ' భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కుమార్‌బాబు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణం వివిధ అంశాల గురించి పెర్కొన్నారు. అనంతరం కళాశాల సైకాలజిస్ట్ మరియు కౌన్సిలర్ గల్లా కృష్ణ మాట్లాడుతూ భారత రాజ్యాంగం యొక్క విశిష్టతను ప్రియాంబల్‌లోని అంశాలను క్షుణ్ణంగా పేర్కొన్నారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ వెంకట్‌రావు మాట్లాడటం జరిగింది. కళాశాల చైర్మన్ డాక్ట ర్ పెనుబల్లి బాబునాయుడు డైరెక్టర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ ఆమోద దినోత్సవం



**విడవలూరు నవంబర్ 26 ప్రభాతవార్త** విడవలూరు మండలంలోని రామచంద్ర పురం గ్రామ సచివాల యంలో శనివారం 73 వ రాజ్యాంగ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దీనిని పురస్కరించుకొని ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి శివకుమార్, సచివాలయ సిబ్బంది వాలింటీర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రుడ్ని పరామర్శించిన డి.ఎంహెచ్ఓ



**జలదంకి, నవంబర్26, ప్రభాతవార్త:** జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి మల్లి.పెంచలయ్య తన చిన్ననాటి మిత్రుడు, సోమవరప్పాడు మాజీ సర్పంచ్, కావలి డివిజన్ పి.ఎంపి అధ్యక్షుడు పిడుగు.వెంకటరమణయ్యాను పరామర్శించారు. రమణయ్య ఇటీవల అనారోగ్యం బారీనుండి కోలుకొని ప్రస్తుతం మండల పరిధిలోని తన గ్రామమైన 9వమైలులో విశ్రాలంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న అధికారి శనివారం తొమ్మిదో మెలుకు విచ్చేశారు. రమణయ్యను ఆప్యాయతగా పలకరించాడు. ఆరోగ్యంగూర్చి వాకబుచేసి కుటుంభ యోగక్షేమాలగూర్చి తెలుసుకున్నాడు. ధైర్యంగా వుండాలని సూచించాడు. ఆరోగ్యంపట్ల ప్రత్యేకశ్రద్ద వహించాలని అన్నాడు. మంచి అహారం తీసుకుంటు తగిన విశ్రాంతితో మునుపటి ఆరోగ్యాన్ని సంతరించుకోవచ్చుని అదే సమయంలో ధైర్యంగా వుండాలని సలహాయిచ్చాడు. త్వరగా కోలుకొని మునుపటిలా వృత్తిలో చురుకుదనం కనపరస్తూ అసోసియోషన్ కార్యక్రమాలలో హుషారుగా పాల్గొనాలని చెప్పారు. ఆయనతోపాటు జవహర్‌భారతి డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ ఆర్.మాల్యాద్రి, ఎల్.ఐ.సి అధికారి పి.మాల్యాద్రి, జలదంకి పి.హెచ్.సి వైద్యాధికారి శ్రీనివాసులు, జిల్లా పి.ఎం.పి అధ్యక్షులు శాఖవరపు.వేణుగోపాల్, కావలి డివిజన్ పి.ఎం.పి గౌరవాధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషా, లోక్‌సత్తా నాయకుడు ఎం.మాలకొండారెడ్డి, జిల్లా పి.ఎం.పి నాయకుడు ఓ మస్తానయ్య, జి.శేషయ్య, ఎన్.ప్రసాద్, షేక్ జిలాజిభాషా, డి.వి సుబ్రహ్మణ్యం వున్నారు.

## ఎం.పి.డి.ఒ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం



**జలదంకి, నవంబర్26, ప్రభాతవార్త:** స్తానిక ఎం.పి.డి.ఒ కార్యాలయంలో శనివారం రాజ్యాంగదినోత్సవాన్ని ఘనంగ జరుపుకున్నారు. ఎం.పి.డి.ఒతోపాటు సిబ్బంది, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహేబ్ అంబేత్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎం.పి.డి.ఒ శ్రీధర్ మాట్లాడుతు ప్రతి వక్కరు రాజ్యాంగ స్పూర్తితో పనిచేయాలని పిలుపునిచ్చారు. అందరు రాజ్యాంగానికి బద్దులై వుండాలని కోరారు.

## 28న మండల సర్వసభ్యసమావేశం

**జలదంకి, నవంబర్26, ప్రభాతవార్త:** ఈనెల 28న మండల సర్వసభ్యసమావేశం జరుగుతుందని ఎం.పి.డి.ఒ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశాడు. స్తానిక కార్యాలయంలో మండలాధ్యక్షుడు గోచిపాతల వెంకటరమణయ్య అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి అన్ని శాఖల అధికారులతోపాటు, జట్.పి.టి.సి, ఎం.పి.టి.సి సభ్యులు సర్పంచ్‌లు పాల్గొనాలని ఆయన కోరారు.

## బి.జె.పి మండల సమావేశం

**కొండాపురం, నవంబర్26, ప్రభాతవార్త:** కొండాపురం మండలం బి.జె.పి మండల సమావేశం శనివారం మండలాధ్యక్షుడు మాలేపాటి.మల్లికార్జున ఆద్వర్యంలో జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిధిగా మండల ఇన్‌చార్జ్ వింత రమణారెడ్డి విచ్చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోవు ఎం.ఎల్.సి పట్టభద్రుల ఎన్నికలకు సంభందించి పోలింగ్ బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌ల సహాయంతో మండలంలోని పట్టభద్రుల ఓటర్లను చేర్పించి గుర్తించి పార్టీ గెలుపుకు కృషిచేయాలని అన్నారు. అలాగే రాబోయే శాసనసభ ఎన్నికల్లో ఇప్పటినుంచే కార్యకర్తలు కష్టపడి పనిచేసి కొండాపురం మండలంలో అత్యధిక మెజారిటి వచ్చేవిదంగా ప్రతి వక్కరు కృషిచేయాలన్నారు. అనంతరం మండలాధ్యక్షుడు మాలేపాటి మల్లికార్జున పలువిషయాలపై చర్చించారు. మండల ప్రధాన కార్యదర్శి చల్లా.చినమాల కొండ య్య, కిషాన్‌మోర్చా అధ్యక్షులు వింతా గోపాల్‌రెడ్డి, ఎస్.సి మోర్చా అధ్యక్షుడు శింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కోర్టులో రాజ్యాంగ దినోత్సవం



**కోవూరు, నవంబరు 26 ప్రభాతవార్త :** కోవూరులోని కోర్టు ఆవరణలో శనివారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సి. మురళీధర్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వైజే పద్మశ్రీ, అడిషనల్ జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ జె. కాత్యాయిని, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఉన్నారు.

## సచివాయాల్లో మరింత మెరుగైన సేవలు అందించాలి



**కోవూరు, నవంబరు 26 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా గ్రామ సచివాలయ కార్యదర్శులు, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం మండలంలోని అన్ని గ్రామాల సచివాలయ కార్యదర్శులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు , సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్లుకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సచివాలయంలో మీసేవకు సంబంధించిన అన్ని సేవలు అందించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించేలా చూడాలన్నారు. అదేవిధంగా స్పందనలో వచ్చే అర్జీలకు తగు పరిష్కారం చూపేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా సచివాలయాల్లో ఏయే సేవలు అందించాలనే విషయంపై వీడియో ద్వారా కూడా అవగాహన కల్పించారు. అంతకుముందు సమావేశ మందిరంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ఇనమడుగు సచివాలయ కార్యదర్శి గిరీష్ ఆకస్మిక మృతికి రెండు నిముషాల పాటు సమావేశంలో మౌనం పాటించారు.

## ఘనంగా రాజ్యాంగ ఆమోదదినోత్సవ వేడుకలు

**తోటపల్లిగూడూరు, నవంబరు 26 ప్రభాతవార్త** మండలంలో భారతరాజ్యాంగ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసంధర్బంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈవేడుకలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ధనుంజయకుమార్ మాట్లాడూ 72ఏళ్లుగా రాజ్యాంగం సామాజిక వర్గాల చరిత్రను తిరగరాసి అణారిన వర్గాలకు అండగా నిలిచిందన్నారు. ఈకార ్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నీలం సాయిని పరామర్శించిన ఎంపి ఆదాల



**అల్లూరు, నవంబరు 26 ప్రభాతవార్త** వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్ తండ్రి మస్తానయ్య అనారోగ్యంతో మరణించడంతో శనివారం ఆయన కుటుంబాన్ని నెల్లూరు ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు. అల్లూరు వినాయకనగర్‌లోని నీలం సాయి స్వగృహంలోవారి కుటుంబ సభ్యులను ఎంపి ఆదాల పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, మాజీ అల్లూరు మండల వైసిపి అధ్యక్షుడు దండా కృష్ణారెడ్డి, బీద రమేష్ యాదవ్, పి.మధురెడ్డి, ఉస్మాన్ షరీఫ్, వైసిపి నాయకులు వున్నారు.

## డాక్టర్ ఉమాచంద్ డిగ్రీలు నకిలీలు కావు




**కావలి, నవంబరు 26 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని డాక్టర్ ఉమాచంద్‌పై ఓ వ్యక్తి చేసిన నిరాదారమైన ఆరోపణల్ని కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తోందని కావలి ఐయంఎ గౌరవాధ్యక్షులు, వివిధ సంఘాల బాధ్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో శనివారం రాత్రి ఐయంఎ డాక్టర్లు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడారు. కావలి పట్టణ రామమూర్తిపేటకు చెందిన వెంకటేశ్వరరెడ్డి డాక్టర్ ఉమాచంద్‌పై చేసిన ఆరోపణలు అన్ని అవాస్తవాలని తెలిపారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకే ఆయన యంబిబిఎస్, పిజిలు చదివి సర్టిఫికేట్లు పొందాడన్నారు. ఈ సర్టిఫికేట్లు నకిలీలు కావన్నారు. ఓ వ్యక్తి తెలియక మీడియాలో డాక్టర్ ఉమాచంద్‌పై నిరాదారమైన ఆరోపణలు చేశారన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా వైద్య వృత్తికి కళంకం తెచ్చేలా ఆరోపణలు చేయకూడదని ఆయన తెలిపారు. ఈ నిరాదారమైన ఆరోపణల వల్ల ఆయన మానసిక ఆందోళనకు గురయ్యారన్నారు. ఆరోపణలు వచ్చినప్పుడే డాక్టర్ ఉమాచంద్ ఐయంఎను సంప్రదించి వుంటే ఇటువంటి పరిస్థితులు ఏర్పడేది కావన్నారు. ఆయన ఈ రోజే ఐయంఎని సంప్రదించడంతో వాస్తవాలు తెలియజేసేందుకు మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డాక్టర్ ఉమాచంద్ తండ్రికి, ఆరోపణలు చేసిన వెంకటేశ్వర్లరెడ్డికి మధ్య చోటుచేసుకున్న ఆర్థిక లావాదేవీల వివాదాలు కారణం తప్ప డాక్టర్ ఉమాచంద్ డిగ్రీలలో ఎటువంటి లోపాలు లేవన్నారు. ఫేక్ డిగ్రీలు కావని ఆయన స్పష్టం చేశారు. సర్టిఫికేట్లు అన్ని చూపిస్తూ వివరించారు. ఐయంఎ కార్యదర్శి డాక్టర్ శ్రీధర్, డాక్టర్ రామస్వామి సూపర్ స్పెషాలిటీ వైద్యశాల చైర్మన్ డాక్టర్ రామస్వామి, ఏరియా వైద్యశాల విశ్రాంత సూపరింటెండెంట్ డాక్టర్ వి.వి.సుబ్బారావు, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ ఉమాచంద్, డాక్టర్ అల్లంపాటి శ్రీనివాసులు, డాక్టర్ బెజవాడ సుధీర్, డాక్టర్ అక్బర్ బాషా, డాక్టర్ మురళి, డాక్టర్ గోపిలు పాల్గొని మాట్లాడారు.

## వైసిపి ప్రభుత్వ రాజ్యాంగ వ్యతిరేక పాలనతో ప్రజలు తల్లడిల్లుతున్నారు



**కావలి, నవంబరు 26 ప్రభాతవార్త** వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో రాజ్యాంగ వ్యతిరేక పాలన సాగిస్తోందని దీంతో ప్రజలు తల్లడిల్లిపోతున్నారని తెలుగుదేశం పార్టీ నేతలు దుయ్యబట్టారు. టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాలతో కావలి జాతీయ రహదారిపై వున్న అంబేద్కర్ విగ్రహంకు శనివారం పూలమాలలు వేసి భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కూరపాటి శ్రీనివాసులు, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మస్తాన్, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యనిర్వాహక కార్యదర్శి దార్ల శివకుమార్, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ రఫీఅహ్మద్, వాణిజ్య విభాగం కావలి నియోజకవర్గ అధ్యక్షులు కోట రమేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు కత్తి ఆదిశేషయ్య, పఠాన్ హనీఫ్, అక్కిలిగుంట సూర్యప్రకాష్, శాంతికుమార్, ఏటూరి శివ, పసుపులేటి పద్మ, అహ్మద్, మద్దూరిరవి, పల్లపు కుమార్, మాల్యాద్రి, వర్దినేని వెంకటేశ్వర్లనాయుడు, సోమయ్యగారి రమణ, ఉప్పాల మాలకొండయ్య, రాధమ్మ, నేలపాటి మాల్యాద్రి, మల్లి రమణయ్య, భాస్కర్‌నాయుడు, గంగినేని సురేంద్ర తదితరులు పాల్గొని మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల ప్రజలకు చేసిన సేవల్ని కొనియాడారు. ఎన్నో ఏళ్లు కష్టపడి రాజ్యాంగాన్ని రూపొందించిన మహానుభావులను విస్మరించి జగన్‌రెడ్డి ప్రభుత్వం పైశాచిక ఆనందాన్ని పొందడం కోసం చేస్తున్న పనులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యపాలు చేస్తున్నాయన్నారు. నేడు రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాలరాస్తూ రాజారెడ్డి రాజ్యాంగాన్ని జగన్‌రెడ్డి అమలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్యాన్ని కాలరాసి అప్రజాస్వామ్య విధానాల ద్వారా ప్రజల గొంతును వైసిపి ప్రభుత్వం అణిచివేస్తుందన్నారు. దళితులను టార్గెట్ చేసి హింసించే ఈ ప్రభుత్వాన్ని గద్దెదించే రోజులు దగ్గరలో వున్నాయన్నారు. రానున్న ఎన్నికలలో వైసిపి ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు ప్రజలు సంసిద్ధంగా వున్నారని తెలిపారు.

## ఉపాధ్యాయ సమస్యలపై ప్రత్యేక దృష్టి



**కోవూరు, నవంబరు 26 ప్రభాతవార్త** : తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని, ఉపాధ్యాయులు తమ అభ్యర్థితత్వాన్ని బలపరిచి ఓటు వేయాలంటూ పి. చంద్రశేఖర్‌రెడ్డి శనివారం కోవూరులోని టీఎన్‌సీ కళాశాల, జేబీఆర్ ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను పూర్తిగా అవగాహన చేసుకుని వాటిని క్రమం తప్పకుండా పరిష్కరించేలా తనవంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌సీ కళాశాల ప్రిన్సిపాల్ సికిందర్, జేబీఆర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపాలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్



**సీతారామపురం నవంబర్ 26 ప్రభాతవార్త** స్దానిక ఆదర్శ పాఠశాలలో శనివారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. మొత్తం 42 నమూనాలను విద్యార్ధులు ప్రదర్శించినట్లు ఇన్‌చార్జి ప్రిన్సిఫల్ జమున తెలిపారు. ఈ నమూనాలను వైద్యాదికారి స్వప్న, ఉపాధ్యాయులు, విద్యార్ధులు సందర్శించారు. ఈ నమూనాల నుండి 5 నమూనాలను మండలస్దాయికి ఎంపిక చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

## ప్రజాసమస్యలపై పరిష్కారానికై జనసేన ఉద్యమం



**నెల్లూరు, నవంబరు26 ప్రభాతవార్త-కార్పోరేషన్** కార్పోరేషన్ పరిదిలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసేన ఆద్వర్యంలో ఉద్యమించనున్నామని జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు వినతిపత్రాన్ని శనివారం కార్పోరేషన్ కమిషనర్ హరితకు సమర్పించేందుకు జనసేన నాయకులు కార్పోరేషన్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ మాట్లాడుతు ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తాము వినతి పత్రం ఇచ్చేందుకు కార్పో రేషన్‌కు రావటం జరిగిందన్నారు. కానీ పోలీసులు తమను, తమ కార్యకర్తలను అడ్డుకోవటం జరిగిందన్నా రు. వాగ్వాధం తరువాత నాయకులను మాత్రం కార్యాలయంలోకి అనుమతించారని పేర్కొన్నారు. వినతి పత్రం ఇచ్చేందుకు కమిషనర్ తమకు మూడు సార్లు అపాయింట్‌మెంట్ ఇచ్చిన కలువలేదని ఆరోపించారు. ప్రజా సమస్యలపై స్పందించమంటే అధికారులు ఎందుకు ఇంతలా ఇబ్బందులు పడుతున్నారో తమకు అర్థం కావడం లేదన్నారు. జనసేన నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు మాట్లాడుతు తాము నిర్వహించిన గడపగడపకి జనసేన కార్యక్రమ సమయంలో వివిధ డివిజన్లలోని ప్రజలనుండి అనేక సమస్యలను తమ దృష్టకి రావటం జరిగిందన్నారు. అందులో ప్రధానంగా నగర పరిధిలో ఇటీవలకురిసిన వర్షాలకు రోడ్డు పూర్తిగా గుంతలమయం అయ్యాయని వాటికి వెంటనే మరమ్మత్తులు చేయ్యాలన్నారు. చెత్త సేకరించటంలో పూర్తి స్థాయిలో అలసత్వం కనిపిస్తుందని దీంతో దోమల బెడదల పెరిగిందన్నారు. నగరంలో వీధి కుక్కలు, పందుల బెడద అధికంగా ఉందని వాటి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రెయినేజీల్లో మురుగు పేరుకుపోయిందని దీంతో విషజ్వరాలు ప్రభలుతున్నాయని అన్నీ విడిజన్లలో శానిటైజేషన్‌డ్రైవ్‌ను నిర్వహిం చాలన్నారు. ఈ సయస్యలన తక్షణం పరిష్కరించాలని అధికారులను కోరేందుకు కార్పోరేషన్ కార్యాలయనికి వస్తే అధికారుల తమకు తీవ్ర నిరాశ కలిగించిందన్నారు. తక్షణం కార్పోరేషన్ పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రతిరోజూ ప్రతి డివిజన్‌లో ఆందోళణ కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి గునుగుల కిషోర్, జిల్లా కార్యదర్శి షేక్.ఆలియా, నాయకులు గుత్తు శ్రీకాంత్, కంతర్, అక్కిశెట్టి శ్రీధర్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరాధరణకు గురి అవుతున్న ఎస్సీ,ఎస్టీ సంక్షేమ హాస్టళ్ళు



**నెల్లూరు నవంబర్ 26, ప్రభాతవార్త-వైద్యం** జగన్, వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఎస్సీ, ఎస్టీ సంక్షేమ హాస్టళ్ళు పూర్తిగా నిరాధరణకు గురి అయ్యాయని, వాటిని పట్టించుకునే నాధుడే కరువయ్యారని తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు షేక్.అమృల్లా ఆవేదన వ్యక్తం చేశాడు. శనివారం నగరంలోని విఆర్సీ కూడలిలో 73వ రాజ్యాంగ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానికి అమృల్లా పూలమాల వేసి నివాళులర్పించాడు. ఈ సందర్భంగా అమృల్లా మాట్లాడుతూ టీఎన్ఎస్ఎఫ్ పోరుబాటలో సంక్షేమ హాస్టళ్ళ పోరుబాట కార్యక్రమంలో దుప్పట్లు లేక విద్యార్ధులు అవస్థలు వెలుగులోకి రావడంతో బీసీ విద్యార్ధులకు ప్రభుత్వం దుప్పట్లు పంపిణీ చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ హాస్టళ్ళలలో ఉంటున్న విద్యార్ధులు ఇప్పటికి దుప్పట్లు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆయన ఆరోపించారు. విద్యార్ధులకు చలికాలం ఏమైనా మినహాయింపు ఇస్తుందాని ప్రశ్నించారు. 73వ అవతరణ దినోత్సవాలను రాజ్యాంగం పూర్తి చేసుకున్నా, మహనీయులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు రాష్ట్రంలో అమలు అయ్యే పరిస్థితి లేదన్నారు. వెంటనే ఎస్సీ, ఎస్టీ హాస్టళ్ళలోని విద్యార్ధులకు దుప్పట్లను పంపిణీ చేయాలని లేనిపక్షంలో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు రమేష్‌రెడ్డి, వసీం, నాగేంద్రకుమార్, చైతన్య, వర్షిత్, వెంకట్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి " ఇదే ఖర్మరా "




**ఉదయగి నవంబర్ 26 ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలో పొన్నుబోయిన చెంచలబాబు యాదవ్ అతిధి గృహంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి చెంచలబాబుయాదవ్ మాట్లాడుతుఇదే ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని డిసెంబర్ 1 వ తేది నుండి టిడిపి తరపున మొదలు పెడుతున్నామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి రాజ్యంగం అమలులోకి వచ్చిన రోజున గుర్తు చేసుకొని మహానీయునికి ఘన నివాళి అర్పించారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ సిహెచ్ భయ్యన్న, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపా ధ్యాక్షులు ఎస్‌కె రియాజ్ , మాజీ జడ్‌పిటిసి సభ్యులు కలివెల జో ్యతి, టిడిపి నాయకులు ఓబుల్‌రెడ్డి ,వెంకటేశ్వర్లురెడ్డి, రాజా, వెంకటస్వామి, బొజ్జా నరసింహులు, అరుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఐదు మంది పేకాటరాయుళ్లు అరెస్ట్

**కావలి రూరల్, నవంబరు 26 ప్రభాతవార్త** కావలి బాలకృష్ణారెడ్డినగర్‌లోని ఓ నివాసంలో పేకాట ఆడుతున్న సమాచారాన్ని తెలుసుకున్న కావలి రూరల్ ఎస్ఐ మాల్యాద్రి తన సిబ్బందితో శనివారం దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఐదు మంది పేకాటరాయుళ్ళను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 3 వేల 80 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. కావలి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

## అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేద్దాం

**ఉదయగిరి నవంబర్ 26 ప్రభాతవార్త** ఉదయగిరిలోని స్దానిక వైసిపి కార్యాలయంలో శనివారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖ ర్‌రెడ్డి ఘనంగా నివా ళులర్పించారు. ఈకార్య క్రమంలోవైసిపి నాయ కులను ఉద్దేశించి అంబేద్కర్ ఆశయాలను ప్రతిఒక్కరుప్రజల వద్దకుచేర్చాలని కోరారు. ఈకార ్యక్రమంలో మండల కన్వీనర్ అక్కిబాస్క ర్‌రెడ్డి, ఉపసర్పంచ్ ముత్తుజా, జిల్లా మైనార్టీ సెల్ అద్యక్షులు గడియాల్సి యజ్దాని, పాల్గొన్నారు



## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**ఉదయగిరి నవంబర్ 26 ప్రభాతవార్త** భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేద, బడుగు, బలహీన వర్గాలకోసం రాజ్యాంగాన్ని అందించి వారిని ఉన్నత శిఖరాలకు చేర్చిన మహానీయుడు అని ఎంపిఆర్‌పిఎస్ నాయకులు బకీర్ జాషువా కొనియాడారు. రాజ్యాంగ దినోత్సవం సందర్బంగా అంబేద్కర్ భవనం వద్ద అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంఆర్‌పిఎస్ నాయకులు బెజవాడ బాలగురువయ్య, రమణయ్య, సత్తినపల్లి శ్రీరాములు, పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**మనుబోలు, నవంబరు 26 ప్రభాతవార్త** మనుబోలు హైస్కూలులో శనివారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. హెచ్‌యం డేవిడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే సాంఘిక శాస్త్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ దినోత్సవాలలో భాగంగా భారత రాజ్యాంగంలోని వివిధ అంశాలతో పాటు, భారతదేశ భౌగోళిక చరిత్ర, రాజకీయాల చరిత్ర బాలబాలికల ప్రదర్శనకు వుంచారు. నమూనా అసెంబ్లీ క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌యం డేవిడ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగ విశిష్టతను కొనియాడి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.శ్రీనివాసులు, కె.వి.రత్నమ్మ, శాంతి, ఎస్.ఎల్. కాంతారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక అంబేద్కర్‌నగర్‌లో అంబేద్కర్ యూత్ నాయకులు రాయపాటి కిరణ్‌కుమార్, బండ్ల హరి, చింతల వెంకటేశ్వర్లు, మల్లి, మోచర్ల రమణయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్‌కు బహుజనులు నివాళులర్పించారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కాలేజిలో ప్రిన్సిపాల్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ దినోత్సవం గురించి సమావేశం నిర్వహించి రాజ్యాంగ రచనలో అంబేద్కర్ కృషిని కొనియాడారు.

## రాజ్యాంగాన్ని గౌరవిద్దాం



**వింజమూరు, నవంబర్26ప్రభాతవార్త:** దేశంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యం కలిగిన దేశం భారతదేశమన్నారు. దేశాన్ని ఒకతాటిపై నడిపించే రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవిద్దామని ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం వింజమూరులో రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా బంగ్లాసెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ఆమోదించి 73ఏళ్ళు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను స్మరించుకోవడం అందరి బాధ్యత అన్నారు. ఆయన చూపిన స్వేచ్ఛ, సమానత్వం ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ బాధ్యతగల పౌరులుగా నడుచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ రేవునూరి శ్రీనివాసులురెడ్డి, సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, నాయకులు అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, లెక్కల సుధాకర్‌రెడ్డి, మిడదాల రాజారెడ్డి, మందాది గోవిందరెడ్డి, సూరం వినోద్‌రెడ్డి, అంకినపల్లి నర్సింహారెడ్డి, నీలం సంజీవరెడ్డి, దాట్ల విజయభాస్కర్‌రెడ్డి, ఎనిమిరెడ్డి కొండలరావ్, కొండపల్లి రమేష్, ఎన్.బాలయ్య, ఆరికొండ సురేష్, ఆనంగి శ్రీనివాసులు, పెంచలరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాపు నేత ఆలా శ్రీనును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వంటేరు



**కావలి, నవంబరు 26 ప్రభాతవార్త** కావలి పట్టణ వెం గళ్‌రావునగర్‌లోని కాపు నేత ఆలా శ్రీనివాసులు నివాసానికి శనివారం కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణు గోపాల్‌రెడ్డి వెళ్లి పరామర్శించారు. ఆలా శ్రీను తండ్రి వెంకటేశ్వర్లనాయుడు ఇటీవల మృతి చెందారు. దీంతో మాజీ ఎమ్మెల్యే వంటేరు పరామర్శించారు. కొంతసేపు వంటేరు ముచ్చటించారు.

## ఇంటినిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలి



**ఇందుకూరుపేట నవంబర్ 26 ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలంలోని కొత్తూరు లేవుట్‌లో శనివారం హౌసింగ్ డే సందర్బంగా లబ్దిదారులకు వివిధ దశలలో ఉన ఇంటి నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలని ఎంపిడిఒ బి .కల్పన అధికారులకు సూచించారు. మౌళిక సదుపాయాలు, వసతులు కల్పించిన విషయాన్ని లబ్దిదారులకు పూర్తి స్దాయిలో వివరించి అవగాహన కల్పించాలని సూచించారు. హౌసింగ్ యాప్‌లో అన్ని విషయాలు నమోదు చేయడం జరిగింది. ఈకార ్యక్రమంలో గృహనిర్మాణశాఖాధికారులు కైలాసం శ్రీనివాసులురెడ్డి, సచివాలయం సిబ్బంది, హౌసింగ్ లబ్దిదారులు పాల్గోనా ్నరు.



వార్త
రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు నగరంలో... నెల్లూరు క్రైమ్, సంతపేట, దర్గామిట్ట, బారకాసు, కొండాపురం మండలంకు విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
వార్త కార్యాలయం, ఎ.కె.నగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, నెల్లూరు.
ఫోన్: 7675867756, 9347112031